సీఎం చంద్రబాబుకు స్వాగతంపలికిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం మధ్యాహ్నం సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం చదలవాడు గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

కావలి ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన మున్సిపల్ న్యాయసలహాదారుడు శివప్రసాద్‌రెడ్డి

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని కావలి పురపాలక సంఘ న్యాయసలహాదారుడుగా నియమితుడైన న్యాయవాది పి.వి.శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పురపాలక సంఘ అభివృద్ధికి పాటుపడాలని, తనకు, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని న్యాయవాది శివప్రసాద్‌రెడ్డికి ఎమ్మెల్యే తెలిపారు.

మాస్టర్ ప్లాన్ తయారుచేయాలని అధికారులను ఆదేశించిన నుడా విసి

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 20, ప్రభాత వార్త: నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో స్థానిక నుడా కార్యాలయంలో వైస్ చైర్మన్ ఎమ్.సూర్యతేజ నుడా అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.స్వర్ణాంధ్ర 2047-విజన్ ప్లాన్-లో భాగంగా నెల్లూరు సిటీ పరిసర ప్రాంతాలను ఆధునికి హంగులతో నివాస యోగ్యంగా తీర్చిదిద్దేందుకు వీలుగా నుడా అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు.పై సమావేశమునకు సెక్రటరీ లక్ష్మీ,అడ్మిన్‌స్ట్రటీవ్ ఆఫీసర్ ఈశ్వరరాజు,ప్లానింగ్ అధికారి సుబ్బరావు,అకౌంట్స్ ఆఫీసర్ హేమలతా,స్పెషల్ తాసీల్దార్ పెంచల రెడ్డి.ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చంద్రయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి జిల్లా ఎస్పి కృష్ణకాంత్

ఫోటో20 నెల్లూరు క్రైం 01.

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే (గ్రీవియన్స్ డే)ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఇతర విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది మొత్తం 21 మంది పోలీసులు వారి సమస్యల గురించి ఎస్పికి స్వయంగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది సంక్షేమానికి నిత్యం కృషి చేస్తామని విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులతో ఎస్పి మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యక్రమంలో అర్జీలను స్వయంగా స్వీకరించి, సమగ్రంగా విని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. సిబ్బంది సమస్యలపై గ్రీవెన్స్ డేను నిర్వహించడంపై సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి జిల్లా ఎస్పికి ధన్యవాదాలు తెలిపారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించండి

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని రూరల్,సిటీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులంతా చురుకుగా పాల్గొని 100 రోజుల ప్రభుత్వ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూర్యతేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ మేరకు వార్డు సచివాలయాలకు నోడల్ అధికారులను నియమించి స్థానిక వార్డు కార్యదర్శులను పర్యదేక్షించాలని సూచించారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకు స్థానిక శాసన సభ్యులు పాల్గొనేలా అన్ని డివజనుల్లో గ్రామ సభ/వార్డు సభ(ప్రజా వేదిక) లను నిర్వహించాలని సూచించారుజవేదికలో ప్రజా ప్రతినిధులను,ప్రజలను మమేకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రణాళికలను వివరించాలని సూచించారు.ఈ నెల 25 వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు నగరపాలక సంస్థ పరిధిలో రీబోవు 5 సంవత్సరాల కాలంలో తీసుకునే ముందస్తు ప్రణాళికలను ప్రజలకు వివరించాలని తెలిపారు.అ దే విధంగా సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలోని గృహులకు వెళ్లి స్టిక్కర్ ను అంటించి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ ప్రణాళికలను వివరించాలని కమిషనర్ సూచించారు.

కావలి నూతన డిఎస్పీ పి.శ్రీధర్‌ను సత్కరించిన వంటేరు

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త కావలి నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీధర్‌ను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వంటేరు డిఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. డిఎస్పీ శ్రీధర్‌ను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేసి అభినందించారు. డిఎస్పీతో కొంతసేపు వంటేరు ముచ్చటించారు.

కార్పొరేషన్ సెక్రటరీగా ఫజులుల్లాహ్

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ సెక్రటరీగా ఫజులుల్లాహ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారుజీ మేరకు కమిషనర్ సూర్యతేజ ను కార్యాలయంలో శుక్రవారం కలుసుకుని పుష్పకపగుచ్చం అందజేశారు.

రైతు శ్రేయస్సే మా ధ్యేయం.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్...

జలదంకి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త : రైతాంగం కడగండ్లు తీర్చేందుకు కృషి చేయటమే ధ్యేయంగా పని చేస్తామని ఉదయగిరి శాసన సభ్యుడు కాకర్ల సురేష్ పేర్కొన్నారు.శుక్రవారం జలదంకి మండలం లింగరాజు అగ్రహారం చెరువు కట్టను ఆయన ప్రారంభించారు.కట్ట శిథిల దశకు చేరిన క్రమంలో స్టేట్ నార్మల్ ప్లాన్ క్రింద కోటి యాభై లక్షలు మంజూరైయ్యాయి.కట్ట పనులు,రెండు కలుజులు ,స్లూయిజ్ మూడవ నెంబర్ తూము పనులను కాంట్రాక్టర్ చేపట్టారు.దాదాపు సగానికి పైన పనులు పూర్తి అయిన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. సాగునీరు, చెరువుకట్టలు, వాగులు,వంకల్లో నీరు చేరేందుకు అవసరమైన చర్యలు చేపట్టడమే ప్రధానంగా పని చేస్తామన్నారు.ఈ చెరువు కట్ట బాగుతో ఆయుకట్టు రైతుల ఇబ్బందులు తొలిగిపోతాయనీ వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వంద రోజుల పాలనలో హామిల అమలకు శ్రీకారం చుట్టి సఫలికృతం అయ్యారనీ స్పష్టం చేశారు.కూటమి పాలన ప్రజలకు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మంగల తిరుమల, సీనియర్ నాయకులు కొర్రపాటి రామారావు,టిడిపి మండల అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి,సీనియర్ నాయకులు వంటేరు జయచంద్రారెడ్డి,పూనూరు భాస్కర్‌రెడ్డి,ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య,నేతలు దగ్గుమాటి మాల్యాద్రిరెడ్డి,కూరపాటి మాలకొండారెడ్డి,చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి,మందపల్లి మాల్యాద్రి,జాజుల శివరామయ్య,మండల కూటమి నేతలు ,గ్రామ ప్రజలు,రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించిన శ్రీనివాసరెడ్డి

నెల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త- వైద్యం విద్యుత్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ క్రీడలు గురువారం నగరంలోని నెల్లూరు క్లబ్‌లో జరుగుతున్న విషయం విధితమే. అందులో భాగంగా టెన్ని స్లో శ్రీనివాసరెడ్డి నెల్లూరు మోహన్ రాజమండ్రి తలపడగా శ్రీనివాసులురెడ్డి విజయం సాధించారు. నెల్లూరు జెడ్ రాయి నెల్లూరు శ్రీధర్ ఆర్‌టీపీ తలపడగా జెడ్ రాయి గెలుపొందింది. సత్యనారాయణ రాజమండ్రి రాజేష్ వైజాగ్ తలపడగా రాజేష్ గెలవడం జరిగింది. వర్మ వైజాగ్ రవి, వీటీపీ ఎస్ తలపడగా వర్మ విజయాన్ని అందుకున్నారు. మణికాంత్ కర్నూల్ జగన్ తిరుపతి తలపడగా మణికాంత్ గెలవడం జరిగింది. అలాగే సెటీల్‌లో ఓపెన్ సింగల్ స్లో పిటిపీఎస్ గుంటూరుపై గెలవడం జరిగింది. నెల్లూరు ఆర్టీపీ పైకి గెలవడం జరిగింది. కృష్ణపట్నం తిరుపతిపై గెలవడం జరిగింది. ఆర్టీపీపీ విద్యుత్ సౌదాబై గెలవడం జరిగింది. కోటర్ ఫైనాన్స్‌లో కృష్ణపట్నం తిరుపతిపై గెలవడం జరిగింది. విజయనగరం విశాఖపట్నంపై విజయం సాధించింది. నెల్లూరు విద్యుత్ సౌదాబై గెలవడం జరిగింది. ఆర్టీపీపీ ఏలూరుపై గెలిచింది.

అన్నదాన పథకానికి లక్ష వితరణ

నెల్లూరు,సెప్టెంబరు20 ప్రభాత వార్త-విద్య నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అన్నదాన పథకానికి భక్తులు రూ లక్ష వితరణ చేయటం జరిగిందని ఆలయ ఈఓ జె.వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. కరణం దొరబాబు రూ.50వేలు, రాయపనేని విజయ్‌కుమార్ రూ.50వేల నగదును తమకు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు , సీనియర్ సహాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు రోడ్డు ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ఎన్నో ఏళ్లుగా వాహనదారులు, ప్రయాణికులు నరకం చూపిస్తున్న ఆ రోడ్డుకు ఎట్టకేలకు ఎన్నాళ్లకు మోక్షం లభించింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చొరవతో ఎట్టకేలకు ముహూర్తం సిద్ధమైంది. నగర రూరల్ ప్రజలు నిత్యం రద్దీగా ఉండే పొదలకూరు రోడ్డు అద్వాన స్థితిలో ఎన్నో ఏళ్లగా ఉంది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎట్టకేలకు ఈ రోడ్డుకు మోక్షం ప్రసాదించారు. ఎన్నికల ముందు వాగ్దానం ఇచ్చిన రూరల్ ఎమ్మెల్యే వాగ్ధానాన్ని నెరవేర్చుకున్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతులు మీదుగా పొదలకూరు రోడ్డు డీకే డబ్ల్యూ కాలేజ్ వద్ద రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ంరెండు నెలలో పూర్తి చేసి ఈ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర పనులు జరిగిన కాంట్రాక్టర్‌కు బిల్లులు రాని పరిస్థితికి తీసుకువచ్చారని నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని డికెడబ్ల్యూ కాలేజీ నుంచి డై కాస్ రోడ్డు వరకు ఆరు కోట్ల రూపాయిలతో ఐదు కిలోమీటర్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ రోడ్డు అత్యంత ప్రమాదమైన రోడ్డు ప్రతి రోజు వేలాది వాహనాల ఈ రోడ్డు గుండా వెళ్తుంటాయి. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు కోసం ఎమ్మెల్యేగా అనేక ప్రయత్నాలు చేసిన నిధులు రాని పరిస్థితి అన్నారు. ఎక్కడపడితే అక్కడ గుంతలు, ఒక పక్క ఎత్తు ఒక పక్క క్రిందకు ఉంటుంది. ఈ రోడ్డు మీద ప్రజలు నరకం చూస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళి, అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించామని రూరల్ ఎమ్మెల్యే తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే పొదలకూరు రోడ్డుకు ఓ మహర్ధశ వస్తుందని తెలిపారు.

అపోలోలో ఫైజర్ అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం

నెల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఫైజర్ సంస్థ సహకారంతో అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్‌ని ఫైజర్ సంస్థ ప్రతినిధులతో కలిసి అపోలో వైద్యులు శుక్రవారం ఈ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రారంభించా రు. అపోలో వైద్యులు డాక్టర్ శ్రీరాం సతీస్, డాక్టర్ బిందు మీనన్, డాక్టర్ ఏకే చక్రవర్తి, డాక్టర్ చిత్రా భక్తవత్సల రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఫైజర్ సంస్థ సహకారంతో అపోలో హాస్పిటల్స్ ఈ వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రధానంగా ఈ సెంటర్ వృద్ధుల కోసం ఏర్పాటు చేశామని, వృద్ధులు వివిధ వ్యాధుల భారిన పడ కుండా ముందుగానే వ్యాక్సినేషన్ వేసుకునే అవకా శం ఉందన్నారు. న్యూమోకాకల్, ఇన్ ఫ్లూ ఎంజా, హ్యూమన్ పాపిల్లోమా వైరస్, హైపటైటిస్-ఏ, హైపటైటిస్-బితో పాటు టీకా ద్వారా నివారించగల అన్ని వ్యాధులకు ఇక్కడ వ్యాక్సినేషన్ లు అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి డయాబెటీస్, క్రానిక్ హార్ట్, డీసీజీ, క్రానిక్ కిడ్నీ, డీసీజీ, క్యాన్సర్ తదితర ఇమ్యూనోకాంప్రమైడ్ పరిస్థితులు ఉన్న వ్యక్తులలో ముందస్తు వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు తెలియజేశారు.అపోలో హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ డైరక్టర్ డాక్టర్ శ్రీరాం సతీస్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సమగ్రమైన నాణ్యమైన సంరక్షణ అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అనసఆనరు. జీవిత కాల వ్యాక్సినేషన్ అనేది వృద్ధ లజీవిత ప్రమాణాన్ని గణనీయంగా పెంచుతుం దన్నారు. ఈ వ్యాక్సినేషన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ ఏ.దినేష్‌రెడ్డి, డాక్టర్ ఎంసీఎస్ రెడ్డి, ఫైజర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సుడిగాలి పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: నియోజకవర్గమైన కేంద్రమైన ఉదయగిరిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సుడిగాలి పర్యటన నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులతో సమావేశమై అసంపూర్తిగా పనులు మిగిలిపోయిన ఆనకట్ట విషయం మీద చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆనకట్టను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన అధికారులను ప్రణాళికలను రూపొందించుకోవాలని పనులు త్వరతగతిన పూర్తయ్యే విధంగా కాంట్రాక్ట్ లను ఏర్పాటు చేసి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఉదయగిరి పర్యాటక శాఖను అభివృద్ధి పరిచే క్రమంలో పురాతన కృష్ణ మందిరం కొలను తదితర ప్రాంతాలను సందర్శించి వాటికి సంబంధించిన విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ మధ్య కాలంలో నియోజకవర్గంలోని మండలాలను క్యాలెండర్ ప్రకారం ఎంచుకొని ఆ మండలాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ఎక్కడికి అక్కడ పరిష్కార దిశగా పనులను అధికారులకు పురమాయిస్తూ తాను ఆ పనుల మీద పరిశీలన చేసి అధికారులకు కావలసిన సదుపాయాలను సమకూరుస్తున్నట్టు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తెలుపుతున్నారు.ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందనీయుడని పార్టీ శ్రేణులు కొనియాడారు.అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ఉదయగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌసల్ లో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సానుకూలంగా స్పందించిన ఆయన వారి సమస్యలను త్వరలోనే తీర్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మండుటెండను సైతం లెక్కచేయకుండా దాసరపల్లిలోని పలు అభివృద్ధి పనులలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు చంచల బాబు యాదవ్ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ తుమ్మల కిరణ్ సందాని నల్లి పోగు రాజా శివకృష్ణ మట్ల రామయ్య లక్ష్మయ్య అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది : ఇంటూరి

ఉలవపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఇంది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని శుక్రవారం ఉలవపడు మండలం కరేడు పంచాయతీలోని కొత్తపల్లెపాలెం గ్రామంలో ప్రజా వేదికలో పాల్గొని 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ వస్తుందని, పెన్షన్ మూడు నుంచి రూ.4వేలకు పెంచామని డీఎస్సీ ప్రకటించి 16వేలకు పైగా పోస్టులు భర్తీ చేయబోతున్నామని ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంబించి ఐదు రూపాయలకే పేదల కడుపులు నింపుతున్నామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకాలు కూడా అమల్లోకి తెస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్జీవంగా మార్చి వేల కోట్లు దారి మళ్లించిందని సర్పంచ్‌లు ఒక్క రూపాయలు కూడా ఖర్చు పెట్టలేకపోయారని ఈ ప్రభుత్వంలో రూ.1500 కోట్లు పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని, గత ప్రభుత్వంలో ఒక కిలోమీటర్ సిమెంట్ రోడ్డు కూడా వేయ్యలేదని, ఈ ప్రభుత్వంలో ఒక్క కందుకూరు నియోజకవర్గంలోనే సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.15కోట్ల రూపాయలు నిధులు రాబోతున్నాయని 2014-19 మధ్య పల్లెలు రూపురేఖలను నారా లోకేష్ ఎలా మార్చారో ఇప్పుడు పవన్ కళ్యాణ్ పంచాయతీలకు ప్రాణం పోసి వెలుగులు నింపబోతున్నారని అన్నారు. విజయవాడకు వరదలు వస్తే, ఏడుపదుల వయసులో చంద్రబాబు ఎంత కష్టపడ్డారో మనమందరం చూశామని, ఆయన ముందు చూపు, విజనరీ వల్లే బాధితులు త్వరగా కోలుక్కున్నారని, నాతో సహా అనేక మంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు విజయవాడ వెళ్లి పది రోజుల పాటు బాధితులకు అండగా నిలిచామని, చంద్రబాబు వచ్చిన దగ్గర నుంచి రాష్ట్ర ప్రజల గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా నిద్ర పోతున్నారని ఆయన తెలిపారు. కొత్తపల్లెపాలెంలో ఇళ్ల స్థలాల సమస్యను త్వరలో భూమి కొనుగోలు చేసి స్థలాలు పంపిణీ చేస్తామని, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్ పరిశ్రమ పనులు పూర్తయ్యాక ఈ ప్రాంత వాసులకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. స్థానికులకే 90శాతం ఉద్యోగాలు లభించేలా చూసుకునే బాధ్యత నాది అని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఏ నమ్మకంతో మీరు నాకు ఓట్లు వేసి గెలిపించారో , ఈ ఐదేళ్లలో పరిపాలన చేసి ఆ నమ్మకాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటానని నా గెలుపులో మత్స్యకారుల పాత్ర ఎంతో ఉందని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఈ గ్రామంలో అనేక మందిపై అక్రమంగా కేసులు పెట్టారని, రెవెన్యూ సమస్యలు సృష్టించారని, ఐదేళ్లలో బాధితులందరికి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వారికి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయనపై పూల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మండల టీడీపీ అధ్యక్షులు కన్నా ప్రసాద్, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, చెంచురామిరెడ్డి, గ్రామ నాయకులు నాయుడు యానాది, కోటయ్య, మహాప్రసాదు, కొక్కిలిగడ్డ జయరాం, సంకే వెంకటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, నాగరాజు, అప్పా డి ప్రసాదు, సింగోతు రాములు, ఏడుకొండలు, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో ప్రజల్లో అభద్రతా భావం తొలగింది

అత్యద్భుతం కూటమి వంద రోజుల పాలన

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రజాప్రభుత్వ పాలన అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసిందని, వంద రోజుల పాలన అత్యద్భుతమని, ప్రజల్లో అభద్రతా భావం తొలగిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని 26వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఎమ్మెల్యే ఎన్డీఏ కూటమి నేతలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. స్థానిక నాయకులు గజమాలలతో, పూలమాలలతో, దుశ్శాలువలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వంద రోజుల పాలనను పెద్దఎత్తున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజల్లో అభద్రతా భావం తొలగిపోయిందని, స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. ఎప్పుడు వస్తాయో తెలియని ఉద్యోగాలు, పెన్షన్‌దారుల పెన్షన్ అన్న ఆలోచనలలో వున్న వారికి ఉద్యోగాలు, పెన్షన్లు వారు ఖాతాలలో 1వ తేదీనే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛను స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్దిదారుల ఇంటికే అందజేస్తున్నట్లు తెలిపారు. అన్న క్యాంటిన్లకు ఐదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలితీరుస్తూ కళకళలాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లి ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం సాగిస్తున్నాయన్నారు. ఈ వంద రోజుల్లో పంచాయతీలు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించడం జరిగిందన్నారు. వాటిలో ఒక్కో హామీ త్వరత్వరగా అమలు చేస్తుందన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు

నారాయణపురం గ్రామంలో కులవివక్షతను నివారించాలి

కావలి రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కావలి మండలం నారాయణపురం గ్రామంలో దళితులు, గిరిజనుల పట్ల కొంతమంది యాదవ కులస్తులు కులవివక్షతను చూపుతున్నారని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళూరు మాల్యాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం నేతలు గ్రామాన్ని సందర్శించారు. పోలేరమ్మకు సద్ది పోసే సమయంలో, రామాలయం వద్ద టెంకాయలు కొట్టే సమయంలో ముందు యాదవులు చేసుకున్న తర్వాత గిరిజనులు, దళితులు చేసుకో వాలని వివక్షతను చూపుతున్నారని దీనిని నివారించాలని తాళ్ళూరు మాల్యాద్రి, కావలి మండల కార్యదర్శి యం.రాధాకృష్ణయ్యలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా గ్రామంలో వివక్షత వుండటం విచారకరమన్నారు. ఈ వివక్షతను నివారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. కృష్ణుడు దేవాలయం విషయంలో అధికారులు జోక్యం చేసుకోవడం జరిగిందని ఇది తాత్కాలిక నివారణ చర్య అని తెలిపారు. గ్రామంలో గిరిజనులు, దళితులతో సభ నిర్వహించి వారికి అండగా వుండాలని తెలిపారు.

కచ్చేరిమిట్ట మున్సిపల్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇవో వెంకట సుబ్బయ్య

కావలి రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కావలి పట్టణం కచ్చేరిమిట్టలోని మున్సిపల్ పాఠశాలను శుక్రవారం కావలి మండల విద్యాశాఖాధికారి వి.వెంకట సుబ్బయ్య తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరుపట్టిని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. భోజన పథకానికి సంబంధించి తగిన సూచనలు ఇచ్చారు. అలాగే ఉపాధ్యాయులకు కూడా పాఠశాల నిర్వహణలో సూచనలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
టిడిపి నాయకుడు రాగాల శివకృష్ణ

ముత్తుకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కృష్ణపట్నం టిడిపి నాయకుడు రాగల శివకృష్ణ అన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం బీచ్‌లో వినాయక చవితి వేడుకలు ఆయిన తర్వాత విగ్రహాలు నిమజ్జన కార్యక్రమంలో వచ్చిన ఆకులు మొదలైన వ్యర్థాలను సముద్రం దగ్గర ఉండడంతో సముద్రంలోకి వెళ్లి నీళ్లు కలుషితం చేస్తాయన్న నేపథ్యంలో సముద్ర తీరాన శుభ్రం చేసామని తెలిపారు. అలాగే కృష్ణపట్నం నుంచి గోపాలపురం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు కూడా తొలగించామని ఆయన అన్నారు. దీంతో గ్రామస్తులు రాగాల శివకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో లేబుర్ రవిచంద్ర, కరణం రాజేష్, పూరిణి మహేష్, మక్కి మహేష్, కరంచెట్టి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి
టిడిపి ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్

ముత్తుకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముత్తూకురు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పంచాయితీలో ఇది మంది ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు బిసి కాలనీలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ గోడలకు స్టికర్‌లు అంటించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే నిరుద్యోగ యువతకు అండగా మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. అలాగే అవ్వాతాతలకు, వితంతు, వికలాంగులకు పెంచిన పెన్షన్లు అందించడం, ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. రాష్ట్రంలో ఐదు రూపాయిలతో పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్‌లను పున: ప్రారంభించారన్నారు. అలాగే విజయవాడ వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూదూరు లక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి శేషగిరి రావు, మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీవుల్లా, మాజీ ఉప సర్పంచ్ సుంకర శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బొలిగర్ల శ్రీనివాసులు, అక్కయగారి ఏడుకొండలు, వార్డు సభ్యులు లింగయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ ఇన్స్పెక్టర్‌కు సన్మాన వేడుకలు

విడవలూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : స్థానిక పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. నరేష్‌ను విడవలూరు మండలం టిడిపి నాయకులు సత్తివోలుసత్యం రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం సాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు పురంధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, చెముకుల వేణు, జడ్పిహైస్కూల్ చైర్మన్ సుబ్రమణ్యం, మహిళా నాయకురాలు కామేశ్వరమ్మ, కందుకూరు వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

తీర పరిశుభ్రత దినోత్సవ ఆహ్వానం

విడవలూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండలంలోని ఊటుకూరు పెద్దపాలెంలో జరగనున్న అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం శనివారం జరుగుతున్నట్లు మత్స్యకార సంక్షేమ సమితి శుక్రవారం తెలిపారు. స్థానిక ఎస్ఐ పి. నరేష్‌ను కలిసి పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని ఆహ్వానించారు. అనంతరం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ అధ్యక్షులు కొండూరు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చిన్నిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల పోలయ్య పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తప్పవు

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించాల్సిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంకు సంబంధించి 3వ అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా రమణమ్మ ఇటీవల కాలంలో సక్రమంగా విధులకు రాకుండా మద్యం మత్తులో విధులకు వస్తుందని, దీనిపై సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని తల్లులు కూడా తమ దృష్టికి తీసుకువచ్చారని, ఇటువంటి చర్యలు సహించేది లేదన్నారు. విధి నిర్వహణలో అంకితభావం చూపాలే తప్ప ఈ విధంగా తాగి విధులకు రావడం పట్ల సంబంధిత ఆయాపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం పరిధిలోని తల్లులు కూడా ఆమె ప్రవర్తనపై సీపీడీవోకు పూర్తిస్థాయిలో వివరించారు. మొత్తం ఈ ఆయాపై నివేదిక చేసి ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టు పరిధిలోని 4 మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రసన్న ఉన్నారు.

చంద్రబాబు పాలన పేదలకు వరం

వరికుంటపాడు, సెప్టెంబర్ 20 , ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన పేదలకు వరం అని గణేశ్వరాపురం టిడిపి యువనాయకుడు పేరం సుధాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం గణేశ్వరాపురం సచివాలయం పరిధిలో పంచాయతీ కార్యదర్శి సమీర్ శర్మ తో గడప గడపకు తిరుగుతూ ఎన్డీఎ కూటమి వందరోజుల పాలన ను గురించి ప్రజలకు వివరించారు.ఉదయగిరి శాసన సభ్యుడు కాకర్ల సురేష్ ద్వారా నియోజకవర్గం అభివృద్ధి లో దూసుకుపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల కూటమి పాలన సక్సస్

జలదంకి, సెప్టంబర్20,ప్రభాతవార్త:చంద్రబాబునాయుడు ప్రజలకిచ్చిన హామీలు అమలు పరస్తు నూరుశాతం సక్సస్ రేటుతో ముందుకు దూసుకు పోతున్నాడని జలదంకి మండల కూటమి నేతలు పేర్కొన్నారు.ఇది మంచి ప్రభుత్వం ఎందు కంటే అన్న పిలుపును శుక్రవారంవారు ప్రజల్లోకి తీసుకెళ్ళారు.ఎంపిపి గోచిపాతల వెంకటర మణ య్య,పులిగుంట మధుమోహన్‌రెడ్డి, జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, నిమ్మలపల్లి రామచైతన్య,తోటమురళి తదితర కూటమి కార్యకర్తలు నాయకులు స్థానికంగఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈసందర్భంగ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వంద రోజుల పాలనలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఒక్కొట్టిగ నెరవేరుస్తున్నాడని ఇవిగో అంటు పెంచిన పెన్షన్‌లు ఇవ్వడం,నిరుద్యోగులకు అండగ నిలబడుతు మెగా డిఎస్సి,ఆకలిని తీర్చే 5రూపాయల అన్న క్యాంటిన్‌లు పునఃప్రారంబించడం,ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు,ఒకటవ తారీకునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం,ప్రకృతి ప్రళయం విరుచుకుపడి విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసినసందర్భాన బాదితులను చంద్ర బాబు నాయుడు ఆదుకున్న వైనాన్ని వివరించారు.ఈసందర్భంగ ప్రజలనుంచి మంచి స్పందన కనిపిం చింది. దీంతోనేతలు కుషి,కుషిగ సిఎం చంద్రబాబు జిందాబాద్ అంటు నినాదాలు చేస్తు ముందుకు కదిలారు. వారి వెంట ఇన్‌చార్జ్ ఎంపిడిఒచంద్రశేఖరి,సచివాలయ సిబ్బంది మహేష్, సుధాకర్‌రెడ్డి, అంజయ్య,రాజ్‌కుమార్‌లు వున్నారు.

విద్యార్థుల చొరవ స్ఫూర్తిదాయకం

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : విజయవాడలోని వరద బాధితులకు తమవంతుగా సహకారం అందించాలనే దృఢ సంకల్పంతో వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని 1,50,000 రూపాయలు విరాళాలు సేకరించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థుల్లో ఇటువంటి సామాజిక సేవ దృక్పదం ఉండడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 500 , 1000 రూపాయల పైన విరాళాలు సేకరించిన విద్యార్థులను ఎంపీడీవో శ్రీహరి అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇందులోని 70 వేల రూపాయల నగదును అపుస్మా స్కూల్ యూనియన్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అందించాలని కరస్పాండెంట్ రాధికారెడ్డి కోరడంతో ఇందుకు ఎంపీడీవో వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఇంటింటికీ ప్రభుత్వ కరపత్రాల పంపిణీ

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల పరిపాలనలో భాగంగా పంచాయతీ కార్యదర్శి హజరత్ బాబు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్, కల్చరల్, ఆర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడిరైతులు చొరవ చూపాలి

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు , విడవలూరు మండలాలకు సంబంధించి ఆయా గ్రామాల్లో ఉన్న పాడి రైతులు మేలుజాతి పశు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించి పాల ఉత్పత్తిని పెంచేల చొరవ చూపాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న వివిధ పథకాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్‌కు సంబంధించి మినీ గోకులాలు కోవూరు మండలానికి 50 మంజూరు కాగా.. 63 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. అదేవిధంగా విడవలూరు మండలానికి సంబంధించి 50 మంజూరు కాగా.. 92 దరఖాస్తులు పాడి రైతుల నుంచి రావడం జరిగిందన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశు బీమా పథకం కూడా అమలులో ఉందని, గొర్రెలు, మేకలకు సంబంధించి 50 వరకు జీవాలు ఉంటే వాటికి సంబంధించి లబ్దిదారుడు బీమా మొత్తాన్ని ఎస్సీ, ఎస్టీలు అయితే 36 రూపాయలు , ఇతరులు 90 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ఇందుకు ఒక సంవత్సరం కాల వ్యవధి ఉంటుందని ఇందుకు బీమా మొత్తం 6 వేల రూపయాలు రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆవులు, గేదెలకు ఒక రైతుకు 5 పశువులకు మాత్రమే బీమా ఉంటుందని, బీమా మొత్తం 30 వేలు కాగా.. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు 384 రూపాయలు, ఇతరులు 960 రూపయాలు చెల్లించాల్సి ఉంటుందని, ఈ బీమా కాలవ్యవధి 3 సంవత్సరాలు ఉంటుందన్నారు. అదేవిధంగా చేయూత పథకం ద్వారా పాడి రైతులు 5 పశువులకు కలిపి 1.50 లక్షలు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందించడం జరుగుతుందని, మహిళా రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉదయగిరి లో ఆటో ఢీకొని చిన్నారి మృతి

ఉదయగిరి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉదయగరిలోని గండిపాలెం రోడ్డులో నాగిళ్ల జయరాజు అనే ఆటో డ్రైవర్ స్పీడ్ గా వెళుతూ రోడ్డు మధ్యలో నడన్గా ఆటో ఆపివేయడంతో ద్విచక్ర వాహనంలో వెనకనే వస్తున్న బాల వెంకయ్య వెంగమ్మ ఆటోను ఢీకొన్న ప్రమాదంలో చిన్నారి మృతి చెందిందని తెలిపారు.ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉదయగిరి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన బాల వెంగయ్య వెంగమ్మ తమ రెండేళ్ల చిన్నారి పాపను తీసుకుని ద్విచక్ర వాహనంలో ఉదయగిరి కి వచ్చి పనులు ముగించుకొని తిరిగి తమ స్వగ్రామమైన తిరుమలాపురం గ్రామానికి వెళుతున్న క్రమంలో ఉదయగిరి నుండి గండిపాలెం వెళుతున్న నాగిళ్ల జయరాజు అనే ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో వాహనం నడుపుతూ ఎలాంటి మోటార్ వెహికల్ చట్టాన్ని పాటించకుండా మలుపులు కూడా లేని రోడ్డులో ఆటోను రోడ్డు మధ్యలో సడన్గా బ్రేక్ వేయడంతో ఈ దుర్ఘటన జరిగిందని తెలిపారు.ద్విచక్ర వాహనం మీద వెనకే వస్తున్న దంపతులు పాపను తల్లి ఒడిలో కూర్చోబెట్టుకొని ప్రయాణం చేస్తుండగా సడన్గా ఆగిన ఆటోను వెనక నుండి ఢీకొనడంతో పడిపోయిందని తెలిపారు.తలకు తీవ్రమైన గాయాలై రక్తస్రావం కావడంతో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం నెల్లూరు కి తరలించాలని వారు సూచించినట్లు తెలిపారు.వైద్యం కోసం నెల్లూరు లోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో పాపను అడ్మిట్ చేయగా తలకు తీవ్రమైన ర్త గాయం కావడంతో పాప చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు.అల్లారుముద్దుగా చూసుకుంటున్న తమ చిన్న పాప తమ కళ్ళ ఎదుట చనిపోవడంతో పాప తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా షేక్.సజ్జాద్ అహ్మద్

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : పశు సంవర్ధక శాఖలో పనిచేసే పలు విభాగాలు ఉద్యోగులు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కోవూరు ప్రభుత్వ పశు వైద్యశాలలో లైవ్ స్టాక్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్.సజ్జాద్ అహ్మద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎస్. ప్రసాద్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఏపీ ఎన్జీవీఎఫ్ చైర్మన్ బి. సేవానాయక్, ప్రధాన కార్యదర్శి బి. గోవిందరాజు, కడప జిల్లా ఏపీఎన్జీవీఎఫ్ చైర్మన్ ఎన్. రాజశేఖర్, రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, విచ్చేసి ఏకగ్రీవంగా ఎన్నికైన అసోసియేషన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల అధికారులుగా శశిధర్‌రెడ్డి, సాగర్‌లు బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పూలమాలతో ప్రత్యేకంగా అభినందించారు.

మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ పాటూరు పంచాయతీ పరిధిలోని వినాయక గిరిజన కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల ప్రగతికి సంబంధించి వారితో ప్రత్యేకంగా సమీక్షించి అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా రుచి చూసి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది.. మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. వారు మధ్యాహ్న భోజనం బాగుందని సమాధానం ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యం వద్దు

(కోవూరు,) సెప్టెంబరు 20 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికా హారం తీసుకోవాలని , ఈ విషయ ంలో నిర్లక్ష్యం చూపితే అనేక ప్రమా దాలు కొని తెచ్చుకునే పరిస్థితి ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరులోని ¯ గుమ్మలదిబ్బ లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు తప్పనిసరిగా గ్రామాల్లో దొరికే ఆకుకూరలు, గుడ్లు, పాలు ఎకునకవగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న పౌష్టికాహార కిట్లలోని వస్తువులను తప్పనిసరిగా వారు భుజించాలన్నారు. అనంతరం తక్కువ ఖర్చుతో తయారు చేసే పౌష్టికాహారంపై గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భవతులకు సాంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం

విడవలూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని స్వచ్ఛభారత్ - స్వచ్ఛతాహి కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టడం జరిగింది. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సత్యవోలు సత్యం రెడ్డి వెల్లడించారు. విడవలూరు ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పరిశుభ్రత కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం అదే విధంగా ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో పరిశుభ్రత కార్యక్రమం అక్టోబర్ రెండో తేది వరకు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీహరిరెడ్డి, పురంధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, చెముకుల వేణు, కామేశ్వరమ్మ, కందుకూరు రమణయ్య, సాయి, పాల జనార్ధన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు అపుస్మా ఆపన్నహస్తం

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : విజయవాడలోని బుడమేరు వరద బాధితులకు కోవూరు నియోజకవర్గ అపుస్మా ప్రైవేట్ యూనియన్ తమవంతుగా ఆపన్నహస్తం అందించి ంది. ఈ అపుస్మా ప్రైవేట్ యూనియ న్‌కు చెందిన కరస్పాండెంట్లు కె. రాధికారెడ్డి, బి. శ్రీనివాసులురెడ్డి, దయాకర్‌రెడ్డి, కొండారెడ్డి, హరిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని విజయ వాడలోని బొమ్మసాగర్ ప్రాంతంలో ఉన్న 500 మంది కాలనీ వాసులక్లు బాధితులకు తమ వంతుగా లక్ష రూపాయలకు పైగా విలువ చేసే దుప్పట్లు, నిత్యావసర సరుకులు, పండ్లు కిట్ రూపంలో ఏర్పాటు చేసి వారందరికీ అందించారు. అపుస్మా యూనియన్ చేసిన ఈ ఆపన్న హస్తానికి ఆ కాలనీ వాసులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. వీరే స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఈ నిత్యావసర కిట్లను అందించడం గమనార్హం.

ఊటుకూరులో 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం'

సైదాపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : వంద రోజులు పరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ పాల్గొని ప్రతి గృహాన్ని సందర్శించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దశరథరామయ్య నాయుడు, అడ్వకేటు నారాయణ, ఎంఈఓలు దయాకరరావు, సుప్రియ, సచివాలయ సిబ్బంది మునెమ్మ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కలిచేడులో ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమం

సైదాపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని కలిచేడు గ్రామ పంచాయతీ పరిధిలో 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ పలిగోటి పెంచలమ్మ ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వంద రోజులు చేసిన అభివృద్ధిపై శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.సురేష్‌బాబు, టీడీపీ నాయకులు వై.సురేష్‌బాబు, లోకేష్, పంచాయతీ కార్యదర్శి జిలాని బేగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిషోర బాలికలకు పౌష్టికాహారం కీలకం

బుచ్చి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కోవూరు ప్రాజక్టు పరిధిలోని దామర మడుగు పంచాయితీ పరిధిలోని ఎన్‌సి అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమా అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భవతులకు, బాలింతలకు పలు సూచనలు చేశారు. అందరు ఆరోగ్యంగా ఉండాలంటే తక్కువ ఖర్చుతో పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు ,చిరుధాన్యాలు,పాలు పండ్లు తీసుకోవాలని చెప్పారు,చిన్నవయస్సులోనే ఆడపిల్లలు పెళ్ళిళ్ళు చేయవద్దని ఆమె చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతనే పెళ్ళి చేయాలని సూచించారు. ఆడపిల్లలను బాగా చదివించాలని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే బాలామృతం,బాల సంజీవిని కిట్స్, పాలు,గ్రుడ్లు, అందరు గర్భవతులు,బాలింతలు పిల్లలకు అందేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎ.రాధ, గర్భవతులు, బాలింతులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలలో యోగపై అవగాహన

బుచ్చి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రెడ్డిపాళెం ,కొండాయగుంట అంగన్‌వాడీ సెంటర్‌లోపౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పలు సూచనలు చేశారు. కిషోరబాలికలు, తల్లులు,గర్భవతులు కొని సూచనలు పాటిస్తు యోగా చేసుకుంటే చాలా మంచిదని వారు సూచించారు. అలాగే కిషోర బాలికలు చిన్నతన నుండే పౌష్టికాహారంపై అవగాహనతో మంచి ఆహారం తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా బాలామృతం అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాష్టార్ సిహెచ్ గిరిజ, సోషల్‌వెల్‌ఫైర్ మహతి,ఎఎన్‌ఎం నాగభూషణమ్మ, ఆశావర్కర్లు జి.అరుణ, జి.శ్రీలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్ వెంకటరమణమ్మ,డి శివపార్వతీ, ఎ.నారాయణమ్మ, సిహెచ్ సునీత, సిహెచ్.విజయలక్ష్మీ తల్లులు గర్భవతులు పాల్గొన్నారు.

100రోజుల పాలనా కరపత్రాలు పంపిణీ

మర్రిపాడు, సెప్టెంబర్20ప్రభాతవార్త: మర్రిపాడులో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు మర్రిపాడు మండలంలోని 17సచివాలయ పరిధిలో ప్రభుత్వ 100రోజుల పాలనను వివరిస్తూ ఇంటింటికి కరప్రతాలను శుక్రవారం పంపిణీ చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ పరిమి నాగమణి, సర్పంచ్ ఎస్.కె.బీబిజాన్, ఉపసర్పంచ్ గంగవరపు చెన్నప్పనాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు శాఖాపురం సురేష్, టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ గౌసుబాషా, మానం హనుమయ్య, సయ్యద్ జిలానీ, షేక్ జానీ, టి.నరేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయస్ఫూర్తితో నిండు ప్రాణాన్ని కాపాడిన సిఐ

ఆత్మకూరు, సెప్టెంబర్20ప్రభాతవార్త: చేతిలో లాఠి, నెత్తిన టోపి యూనిఫామ్‌తో పైకి చూడడానికి కాఠిన్యంగా కనిపించిన కారుణ్యం కూడా ఉందని నిరూపించారు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధరం. విధి నిర్వహణలో సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడి సమర్ధ అధికారిగా అందరి ప్రశంసలు పొందారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళిన యువకుడికి సమయస్ఫూర్తితో ఊపిరి పోశారు. ఆత్మకూరు పట్టణంలోని కాశీనాయన ఆశ్రమం వద్ద ఓ వ్యక్తి రోడ్డుపై ప్రమాదవశాత్తు బైక్ నుంచి కిందపడి రోడ్డు ప్రక్కన గాయాలతో పడి ఉన్నాడు . అదే మార్గంలో వస్తూ చూసిన ఆత్మకూరు సిఐ గంగాధర్ వెంటనే అటుగా వెళుతున్న అంబులెన్స్‌ను ఆపి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి నిండు ప్రాణాన్ని కాపాడారు.

మెగా జాబ్ మేళా రూపకల్పనకు మంత్రి ఆనం సూచనలు

ఆత్మకూరు,సెప్టెంబర్20ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్‌కార్యాలయంలో నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ సెట్ క్యూఆర్ కోడ్ లోగోను ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఆవిష్కరించారు. ఇప్పటి నుండి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు యాక్షన్ ప్లాన్‌ను మొదలు పెట్టారు. క్యూఆర్‌కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పూర్తి వివరాలను నమోదు చేసుకుంటే భవిష్యత్తులో వారి అర్హతల మేరకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశం లభిస్తుందన్నారు. నిరుద్యోగ యువత వివరాల సేకరణ పూర్తయిన పలు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తూ మెగాజాబ్ మేళాకు కార్యాచరణ జరిగిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఆనం రామనారాయణరెడ్డి గోప్ప సంకల్పంతో చేపట్టిన ఈకార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని స్థానిక నాయకులు తాళ్ళూరి గిరి నాయుడు , మెట్టుకూరు ధనుంజయరెడ్డి, చల్లా రవీంద్రారెడ్డి, చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ లు పిలుపునిచ్చారు.

కావలి డిఎస్పీ పి.శ్రీధర్‌ను సత్కరించిన బిజెపి నేతలు

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కావలి డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.శ్రీధర్‌ను శుక్రవారం బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్పీని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కావలి పట్టణంలోని వివిధ సమస్యలపై డిఎస్పీతో చర్చించారు. మరి ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళికృష్ణ, వాయిగండ్ల సుధీర్, ఓజర్ల సురేష్, సుధాకర్, జలదంకి వెంకటయ్య, మట్టా మల్లికార్జున, దేవండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

పాతూరు పాఠశాలలో శుభదిన్ భోజన్

వింజమూరు,సెప్టెంబర్20ప్రభాతవార్త: వింజమూరులోని పాతూరు పాఠశాలలో శుక్రవారం శుభదిన్ భోజన కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వరరావ్ జన్మదినం సందర్భంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వీట్, హాట్‌తో కూడిన భోజనాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు పాఠశాలలో శుభదిన్ భోజన కార్యక్రమాన్ని నిర్వహి ంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండారెడ్డి, శైలజ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోషణ ఆరోగ్యంపై అవగాహన

సైదాపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : రాపూరు ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రమైన సైదాపురం జడ్పీహైస్కూల్ నందు పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా సీడీపీఓ సునంద ఆధ్వర్యంలో యుక్త వయస్సు కలిగిన బాలికలకు పోషణ ఆరోగ్యంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనత, పోషణతో ముడిపడి ఉన్న ముఖ్యమైన అంశాలపై ఆరోగ్యకరమైన జీవన శైలి, ఆహార పద్ధతులు, సాంప్రదాయ చిరుధాన్యాలు, ముఖ్యంగా బాల్య వివాహాలపై ఆమె అవగాహన కల్పించారు. అనంతరం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వందరోజుల పాలనలో అద్భుతాలు

వరికుంటపాడు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఏన్డీఏ ప్రభుత్వం వంద రోజుల పాలనలో అద్భుతాలు సృష్టించిందని జెడ్పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర అన్నారు .శుక్రవారం మండలంలోని రామాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లికార్జున తో కలిసి జెడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసి ,వంద రోజుల్లో ప్రభుత్వ పాలన గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు కూటమి ప్రభుత్వం తిరిగి ఊపిరి పోసిందన్నారు.సంక్షోభంలోను సంక్షేమం సాధించి,అభివృద్ధికి రెక్కలు తెప్పించందని కొనియాడారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ కార్యాలయ ఎవో వేణుగోపాల్,సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో మన మంచి ప్రభుత్వ కార్యక్రమం

అల్లూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు ఆర్‌డి ఆర్ కాలనీలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్య ంలో మన మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అల్లూరు టౌన్ అధ్యక్షులు కృష్ణచైతన్య, నజీర్‌బాషా, దయాకర్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నార్తుమోపూరు ప్రగతినగర్ ఎస్సీ కాలనీలో మన మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన రూరల్ ఎస్ఐ బాజీబాబు

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కావలి రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బాజీబాబు శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేశారు. రూరల్ ఎస్ఐగా మంచి పేరు తెచ్చుకుని ప్రజలకు జవాబుదారిగా వుండాలని ఎమ్మెల్యే కోరారు.

హోరాహోరీగా ఎస్‌జిఎఫ్ ఎంపికలు

వింజమూరు,సెప్టెంబర్20ప్రభాతవార్త: వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో మండల స్థాయి క్రీడా విజేతల ఎంపికలు పోటాపోటీగా జరుగుతున్నాయి. అండర్ 17, అండర్ 14 బాల బాలికల విభాగంలో కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, యోగా ఎంపికలు జరిగాయి. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పిడి ప్రభాకర్‌రెడ్డి , ఆర్ అంజయ్య తెలిపారు. శనివారం వాలీబాల్, ఖోఖో, చెస్ ఎంపికలు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, పిడి ఎం.తిరుపాల్‌రెడ్డి, రజనీవిలాసిని, వెలుగోటి కృష్ణ, సుమలత, మాచర్ల, విద్యార్థులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండలంలోని గంగపట్నం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం వారు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు సౌకర్యాలను కల్పించడం జరిగింది. అన్న ప్రసాదం దాతలుగా గంగపట్నం వాస్తవ్యులు శ్రీ పేడూరు పోలిరెడ్డిజ్ఞాపకార్థం ధర్మపత్ని రమణమ్మ వ్యవహరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారికి 7గంటలకు పల్లకిసేవ నిర్వహించబడుతుంది. దేవస్థానం నందు ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున భక్తులు విరాళాలు అందజేసి అన్నదాన కార్యక్రమానికి సహకరించాల్సిందిగా కోరుతున్నారు. వచ్చేనెల 3వ తేదీ నుండి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మాల వేయుటకు ఉచితంగా వస్త్రములు, మాలలు ఇవ్వబడుతుందన్నారు.

కన్న బిడ్డ ప్రాణాలు తీసి తల్లిదండ్రులు.

కొడవలూరు సెప్టంబరు 20 ప్రభాతవార్త: జన్మనిచ్చిన తల్లి దండ్రులే... కన్న బిడ్డ ప్రాణాలు తీసిన ఘతకం... ఇంటి ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలం పూడ్చిపెట్టిన వైనం.. తల్లిదండ్రులే కూతురు కనపడటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన తీరు... కొడవలూరు మండలం, పద్మనాభ సత్రంలోని పల్లిపాలెం గ్రామంలో వెలుగు చూసింది. కొడవలూరు మండలం, పద్మనాభసత్రం పంచాయితీలోని పల్లిపాలెం గ్రామంలో నియవసిస్తున్న తిరుమూరు శ్రవణి వయస్సు 23 సంవత్సరాలు వివాహిత గత 20 రోజల నుండి కనబటం లేదని తల్లిదండ్రుల పిర్యాదు మేరకు, స్థానికుల ఇచ్చిన సమాచారం మేరకు మృత్యురాలు శవమును మృతురాలు ఇంటి ఆవరణంలోనే గడ్డవాము వద్ద పూచ్చి పెట్టడం జరిగిందని, ఆ శవంను శుక్రవారం వెలికితీయటం జరిగిందని, కొడవలూరు సిఐ సురేంద్రబాబు మీడియాతో తెలిపారు. సిఐ వివరాలు మేరకు పల్లిపాలెం గ్రామంలో తిరుమూరు శ్రవణీ అనే వివాహిత గత 20 రోజుల నుండి కనపడుట లేదని, వారి కుటుంబ సభ్యులే ఆమెను చంపి ఉంటారన్న విషయం పై గ్రామస్తులు యొక్క పూకారులు వినపడుటంతో, ఆ విషయం పై గ్రామ విఆర్‌వోను అడిగి తెలుసుకోగా అది నిజమే అని తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నరు. ఈ దర్యప్తులో తిరుమూరు శ్రావణిని, తిల్లిదండ్రులు తిరుమూరు వెంకటరమణయ్య, దేవశానమ్మల చంపి ఇంటి ఆవరణలో గడ్డివాము ప్రక్కన పూడ్చి పెట్టారు అని తెలిపారు. ఈ సంఘటనలో ఎవ్వరు ఉన్న మర్డర్ కేసుగా నమోదు చేస్తామన్నారు. ఈ కేసులో పూర్తి వివరాలు దర్యప్తు ద్వారా తెలుసుకుంటామన్నారు.

ప్రకటన

యిందుమూలముగా యావన్మందికీ తెలియచేయునది ఏమనగా మా క్లయింటు అయిన పులుసు రామాంజనేయులు తండ్రీ సుబ్బయ్య@వెంకయ్య మద్దూరుపాడు కావలి మున్సిపల్ ఏరియా అనువారికి చారసత్వంగా ఈ క్రింది షెడ్యూలు ఆస్తి సంక్రమించి గత 50 సం॥లుగా అనుభవించుకొనుచున్నారు. సదరు ఆస్తి మా క్లయింటు స్వాధీన అనుభవములో ఉన్నందున మా క్లయింట్ తన పేరు రెవెన్యూ రికార్డులలో పొందుపరచుటకు కావలి తహసీల్దారు వారికి అర్జీ ఇచ్చివున్నారు.కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తన పేరున పట్టాదారు పాసుబుక్, 1బి మరియు అదంగల్‌ని పొందుటకు ఎవరికైనా అభ్యంతరము ఉన్న యెడల ఈ రోజు నుండి 10 రోజుల లోపు తెలుపుకొనగలరు.**ఆస్తి షెడ్యూలు:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి సబ్ రిం॥ ఏరియా మద్దూరుపాడు సర్వే నెం.204లో యు 0.80 సెంట్లు మెట్ట భూమికి **హద్దులు. తూర్పు:** మాకిన మాలకొండయ్య **దక్షణం:** మాకిన రాధయ్య **పడమర:** పులుసు సుబ్బరత్నమ్మ **ఉత్తరం:** దారి

పువ్వాడ ప్రసాద్, B.L., అడ్వకేట్
డోర్.నెం.10-3-6బి, కోర్టు బిల్డింగ్ ప్రక్కన, కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. సెల్: 9440334204.

నవ నిర్మాణ సేవ ఆధ్వర్యంలో డీఆర్‌ఓకి వినతి పత్రం

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : భారతదేశంలో ఉన్న హిందువుల పుణ్య క్షేత్రమైనటువంటి టిటిడి ప్రసాదమైన లడ్డు ప్రసాదం తయారీలో అపవిత్రత విషయం పై నవ నిర్మాణ సేవ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. నవ నిర్మాణ సేవ ఆధ్వర్యంలో హిందువుల పవిత్రత కాపాడేందుకు హిందువుల మనోభావాలు, హిందువుల కుల దైవంమైన వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్టతకు భంగం కలిగేలా లడ్డు ప్రసాదం తయారీలో వ్యవహరించిన తీరు తయారీలో వాడిన అపవిత్రత జంతువుల కొవ్వును ఉపయోగించి చేయబడినందున దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించి ఇంత అపవిత్రతకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించి భారతదేశంలో ప్రజలకు పవిత్రతకు భంగం కలగకుండా చేయాలని కోరుతూ నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ లవన్నకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తుళ్ళూరు రాము, ఆర్కాట్ కుమార్, కన్నా వినోద్, విజయసూర్య, క్రాంతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి
జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : నిత్యం విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులు తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు నెల్లూరులోని డాక్టర్ రాజశేఖర్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిచైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసట లేకుండా పనిచేస్తున్న ఉద్యోగులు తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడటం కంటే ముందుగానే అవి రాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జడ్పి ఉద్యోగుల కోసం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసిన పంచాయితీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు లక్కాకుల పెంచలయ్య తదితరులను అభినందించిన జడ్పి చైర్ పర్సన్ ఉద్యోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన డాక్టర్ రాజవేఖర్ ఐ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ జ్యోతిని ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్‌తో పాటు జిల్లా పరిషత్‌కు చెందిన వంద మందికి పైగా ఉద్యోగులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈవో భూపతి చిరంజీవి, పంచాయితీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు లాక్కాకుల పెంచలయ్య, బీవీ రమేష్ బాబు, కొండయ్య, భీమిరెడ్డి భరణి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతహిసేవ అద్భుతమైన కార్యక్రమం

బుచ్చి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : ప్రజలందరు స్వచ్ఛతహిసే కార్యక్రమంలో పాల్గొనాలని డాక్టర్ చీదరాల చెన్నయ్య పిలుపు నిచ్చారు. నారాయణపురంలో స్వభావ స్వచ్ఛత హిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు చెట్టను నాటాలని చెప్పారు. చెట్లు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని వ్యర్థాలను తొలగించారు. విద్యార్థులతో కలిసి స్వచ్ఛతహిసేవా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చెట్లను నాటారు.ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన, పేరెంట్స్ కమీటి చైర్మన్ మోర్ల గోవర్ధన్, అంగన్‌వాడీ వర్కర్ రాజేశ్వరీ, వేగూరు సుకుమార్, ఓబయ్య, స్వీపర్ తాటిపర్తి నాగమణి, గుమ్మ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని నింపుతాయి

కావలి రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త క్రీడలు విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని నింపుతాయని, ప్రతి ఒక్కరు తప్పకుండా క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి జవహర్ భారతి కళాశాల డాక్టర్ డిఆర్ ప్రాంగణంలో శుక్రవారం కావలి పట్టణం, కావలి మండలంకు సంబంధించి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వర్గీయ డాక్టర్ డిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడా జ్యోతి, మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్నారు. క్రీడాకారులైన విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. తాను జవహర్ భారతి కళాశాల విద్యార్థిగా, అధ్యాపకుడుగా వుండి ప్రస్తుతం కావలి శాసనసభ్యుల హోదాలో ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషంగా వుందన్నారు. జవహర్ భారతి కళాశాలలో క్రీడల్లో పాల్గొంటే అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్నట్లేనని చెప్పారు. ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కావలి జవహర్ భారతి కళాశాలకు ఘనచరిత్ర వుందన్నారు. దేశ స్థాయిలో గుర్తింపు వుందన్నారు. ఇక్కడ క్రీడలు ఆడటం ఎంతో అదృష్టమన్నారు. ఎంతో చరిత్ర వున్న ఈ కళాశాల ఎంతో మందికి సంస్కారాన్ని నేర్పిందన్నారు. కొన్ని వేల మందికి విద్యాదానం చేసిన ఈ కళాశాలలో క్రీడలు ఆడటం అంటే విద్యార్థుల పూర్వజన్మసుకృతమన్నారు. క్రీడలు శరీర దృఢత్వానికి, మానసిక వికాశానికి ఒక ఆయుధమన్నారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాలు నేర్చుకుంటే వచ్చేది జ్ఞానమైతే మన మీద మనకు నమ్మకం రావాలంటే స్పోర్ట్స్‌మెన్ కావాలన్నారు. ప్రతి విద్యార్థి ఆటల కోసం సమయాన్ని కేటాయించాలన్నారు. ఏ ఆట అయినా పట్టుదలతో ఆడితే దేనినైనా సాధించవచ్చునని తెలిపారు. దేశ స్థాయిలో క్రికెట్‌లో కానీ, వాలీబాల్‌లో కానీ, ఒలంపిక్స్‌లలో ఆడే వారు అందరు కూడా పేద కుటుంబం నుండి వచ్చిన వారేనన్నారు. ధనవంతుల కుటుంబాల నుండి వచ్చిన వారు కాదన్నారు. కష్టాన్ని నమ్ముకొని వచ్చినప్పుడు ఏదో ఒక రోజు విజయం మీ ముంగిట నిలుస్తుందన్నారు. జవహర్ భారతి కళాశాల నుంచి ఎన్నో నేర్చుకున్నానని దేశంలో ఏ మూలకు వెళ్లినా జవహర్ భారతి కళాశాల మూలాలే కనిపిస్తాయన్నారు. జవహర్ భారతి కళాశాల అభివృద్ధిలో

తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు యం.వి.సిద్దు, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు, సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి విద్య

మామూడూరులో ఇది మంచి ప్రభుత్వం

చేజర్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : చేజర్ల మండలం మామూడురు గ్రామ సచివాలయంలో శుక్రవారం రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేరువ చేయడంలో ప్రభుత్వం వందరోజులు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం గ్రామసభ ప్రజాప్రతినిధులు అధికారులు నిర్వహించారు.ఈకార్యక్రమం ఆత్మకూరు శాసనసభ్యులు రాష్ట్రదేవాదాయ ధర్మధాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా పేద ప్రజలకు సంక్షేమం అభివృద్ధికార్యక్రమాలను అందించామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలన పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.నిరుద్యోగ యువతకు మెగా డిఎస్‌సి ద్వారా 16437 ఉద్యోగాలను భర్తి చేయనున్నట్లు తెలిపారు.అలాగేపెన్షన్లు వెయ్యి రూపాయాలు పెంచి 4 వేల రూపాయాలు నగదు ఇంటింటికి వెళ్లి అధికారులు పంపీణి చేస్తున్నారని అన్నారు.ప్రతి నెల ఉద్యోగులకు ఒకటో తేది జీతాలు ఇస్తున్నారని తెలిపారు. అలాగే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అన్నా క్యాంటిన్లు ప్రారంభించి పేద ప్రజలకు 5 రూపాయాలకే అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు , ఎన్‌డిఎ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపై కరపత్రం పంపీణి చేశారు. మండలంలోని యనమదల,ఏటూరు,కోటి తీర్థం,పెరమళ్ళపాడు,వావిలేరు గ్రామాలలో సచివాలయ అధికారులు ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపై కరపత్రాలు పంపీణి చేశారు.ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ విజయలలితా,టిడిపి మండలాద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, వెలుగు ఎపిఎం సుజనా, ఎస్ఐ ప్రభాకర్, కూటమి నేతలు కుంకు బాలయ్యనాయుడు, బండి అనీల్, మాజీ సొసైటీ అద్యక్షులు ఆముదం భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన అద్భుతం

బుచ్చి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేరువ చేయడంలో ప్రభుత్వం వందరోజులు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శాంతినగర్‌లో తెలుగుదేశం సీనియర్ నాయకులు వింజం రామానాయుడు డోర్‌టుటోర్ అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కోవూరు నియోజకర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం వంద రోజులలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొట్టమొదటి సంతకం నిరుద్యోగ యువతకు మెగా డిఎస్‌సి ద్వారా 16437 ఉద్యోగాలను భర్తి చేసేఫైల్ మీద సంతకం పెట్టడం జరిగిందని అన్నారు..అలాగే పెన్షన్లు వెయ్యి రూపాయాలు పెంచి 4 వేల రూపాయాలు నగదు ఇంటింటికి వెళ్లి అధికారులు పంపీణి చేస్తున్నారని ప్రశంసించారు .ప్రతి నెల ఉద్యోగులకు ఒకటో తేది జీతాలు ఇచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.. అలాగే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అన్నా క్యాంటిన్లు ప్రారంభించి పేద ప్రజలకు 5 రూపాయాలకే అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు , ఎన్‌డిఎ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరానగర్, బాలకృష్ణారెడ్డినగర్, తుఫాన్‌నగర్‌లలో కార్డన్ సెర్చ్ !

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కావలి నూతన డిఎస్పీగా పి.శ్రీధర్ బాధ్యతలు చేపట్టగానే సంఘవిద్రోహశక్తుల ఆట కట్టించే ందుకు ప్రణాళిక రూపొందించారు. శుక్రవారం ఉదయం 5 నుంచి 7 గంటల వరకు కావలి మున్సిపాల్టీ పరిధిలోని తుఫాన్‌నగర్, ఇందిరానగర్, బాలకృష్ణారెడ్డినగర్ ప్రాంతాలలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సరైన పత్రాలు లేని 40 టు వీలర్స్, 4 ఆటోలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ పి.శ్రీధర్ మాట్లాడారు. ఈ మూడు ప్రాంతాలలో 88 మంది పోలీసులతో 13 బృందాలుగా విడిపోయి ఆకస్మిక తనిఖీలు (కార్డన్ సెర్చ్) చేశామన్నారు. గంజాయి, సారాయి, మత్తుపదార్థాలు వుంటాయని నకసిక పర్యంతం తనిఖీ చేశామన్నారు. కొత్త వ్యక్తుల సంచారంపై నిఘా వేయడం జరిగిందన్నారు. ప్రతి ఇల్లు పూర్తి స్థాయిలో తనిఖీ చేశామన్నారు. గంజాయి, అసాంఘిక కార్యకలాపాల రహిత కావలిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగా పోలీస్ ఉక్కుపాదం మోపుతూ మెరుపు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడులలో తనతో పాటు నలుగురు సిఐలు, 9 మంది ఎస్ఐలు, 10 మంది ఎఎస్ఐలతో కలిపి 88 మంది పోలీసులం కార్డెన్ సెర్చ్ చేసినట్లు తెలిపారు. 13 పోలీస్ బృందాలుగా విడిపోయి ఒకే సమయంలో ఈ ఆపరేషన్ కొనసాగించామన్నారు.తాను కొత్తగా డిఎస్పీగా బాధ్యతలు చేపట్టి కావలి ప్రజలు ప్రశాంత వాతావరణంలో పయనించాలన్న లక్ష్యంతో ఈ ఆపరేషన్ సాగించడం జరిగిందన్నారు. గంజాయిని తుద ముట్టిస్తానన్నారు. సంఘవిద్రోహశక్తుల ఆటలు కట్టిస్తామన్నారు. స్వాధీనం చేసుకున్న టు వీలర్స్, ఆటోలకు సంబంధించి సరైన పత్రాలు చూపించిన వారికి వారి వాహనాలు వారికి అందజేయడం జరుగుతుందన్నారు.

తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడవాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు !

కావలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కావలి తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడవాలని చూస్తే ఎంతటి వారినైనా క్షమించేది, ఉపేక్షించేది లేదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ 26వ వార్డులో వంద రోజులు మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుర్మార్గపు వైసిపి పాలనను తరిమికొట్టి చంద్రన్న పాలన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎమ్మెల్యేగా విజయం సాధించానన్నారు. కావలి నియోజకవర్గంలో వుండేది ఒకే ఒక్క తెలుగుదేశం, అది చంద్రబాబు తెలుగుదేశమని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. 26వ వార్డులో నాయకులు ఎక్కువ, పనితనం తక్కువ అని ఎద్దేవ చేశారు. కావలి పట్టణంలో 99 బూత్‌లు వుంటే ఒక్క 26వ వార్డులో మాత్రమే 70 ఓట్లు వైసిపికి మెజార్టీ వచ్చిందన్నారు. ఇక్కడ వుండే నాయకులు వార్డులకు పనికి రారు కానీ ఎక్కడెక్కడో తిరిగి ఏదేదో చేయాలనుకుంటున్నారని వీరి ఆటలు సాగవని హెచ్చరించారు. కావలిలో కృష్ణారెడ్డి హైడ్రా స్టార్ట్ అయింది తమ్ముళ్లు అని అనడంతో యువత కేకలతో, ఈలలతో కేరింతలు కొట్టింది. కావలి గడ్డ తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. కష్టాన్ని నమ్ముకున్నానని నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో వుంటానన్నారు. రాజు మంచి వాడు అయితే రాజ్యం సుభిక్షంగా వుంటుందనే దానికి నిదర్శనమే చంద్రబాబు పాలన అన్నారు. ఎమ్మెల్యే దగుమాటి చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టించాయి. చర్చనీయాంశానికి దారితీసింది. కావలి ఎమ్మెల్యే దగుమాటి పాలన, మార్క్ ఇక మొదలవుతుందని తెలిపారు. కావలి పట్టణ 26వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్‌గా గంగినేని వెంకటేశ్వర్లను జనం మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ వార్డుకు చెందిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్రను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే దగుమాటి హెచ్చరికలతో కూడిన సంచలన వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం సాగుతుంది.ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మనకు న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి

దగదర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : మనకు న్యాయం చేస్తానని ఐటి శాఖ మంత్రి లోకేష్‌బాబు భరోసా ఇచ్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. దగదర్తి గ్రామంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాలేపాటి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ విజయానికి మీరు ఎంతగానో కృషి చేశారని, ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే ఊరుకోనని లోకేష్‌బాబు చెప్పారన్నారు. తాను పలువురు మంత్రులను కూడా కలవడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా వుండాలని మాలేపాటి చెప్పారు. రాబోయే రోజుల్లో పార్టీని ఎలా ముందుకు తీసుకుపోవాలో తెలియజేశారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాల్, పాపానాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

నెల్లూరు,సెప్టెంబరు20 ప్రభాతవార్త-విద్య : సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవటంతోపాటూ అప్రమత్తత అవసరమి మహిళా పోలీస్‌స్టేషన్ సిఐ రామారావు పేర్కొన్నారు. డికే ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ లో బాలికలకు గురువారం రాత్రి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. అనవసరమైన ఆకర్షణలకు లోనై చెడు మార్గాల్లో ప్రయాణించి వివరకు ఆత్మహత్యలకు, హత్యలకు గురి అవుతున్న మహిళలను నేడు అనేక మందిని చూస్తున్నామన్నారు. సెల్‌ఫోన్లు, లోన్‌యాప్స్, మారకద్రవ్యాలు తదితర వాటికి దూరంగా జీవితాన్ని మలచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఆర్ఐఒ డాక్టర్ ఏ.శ్రీనివాసులు మాట్లాడుతు అమా మ్మయిలు జీవితంలో దృఢండా ఉండాలని చదువుపై దృష్టిపెట్టి అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్ జి.కరుణకుమారి, శ్రీదేవి, కమిటి సభ్యులు ప్రసన్న, సుధారాణి, యమున , గౌతమి తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో మండల స్థాయి ఆటల పోటీలు

సైదాపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా ఉన్నత పాఠశాల నందు 68వ క్రీడాఉత్సవంలో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న 9 ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం మండలస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, ఎంఈఓలు దయాకరరావు, సుప్రియ, డిప్యూటీ తహశీల్దార్ అనురాధ పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులకు ఐదు రకాలైన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, యోగా వంటి ఆటల పోటీలను నిర్వహించారు. వీటిలో గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు.

వైభవంగా రాజరాజేశ్వరి అమ్మవారి దీక్షల స్వీకరణ మహోత్సవం

నెల్లూరు,సెప్టెంబరు20 ప్రభాతవార్త-విద్య : 50వ శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో 18వ మాలధారణ అర్ధమండల దీక్షా మహోత్సవాలని ఆలయ అర్చకులు రఘురాం శర్మ ఆధ్వర్యంలో వైభవంగా చేపట్టారు. ఈకార్యక్రరమంలో ముఖ్యఅతిథులుగా ఆలయ ఈఓ జె.వెంకటసుబ్బయ్య, అమ్మవారి భక్తులు సన్నపురెడ్డి పెంచలరెడ్డిలు మాట్లాడుతు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు అమ్మవారి భక్తులు 18 వ మాల దారణ కార్యక్రమంలో బాగంగా దీక్షలను స్వీకరించటం జరిగిందన్నారు. వచ్చేనెల 11న ఇరుముడి కార్యక్రమాలను అంగరంగ వైభంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డెయిరీలో డైరెక్టర్ల పదవులకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

నెల్లూరు,సెప్టెంబరు20 ప్రభాతవార్త-విద్య నెల్లూరుజిల్లా పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమితి(విజయాడెయిరీ)ర పాలకమండలిలోని 15 డైరెక్టర్లలో ప్రతి ఏటా రోటేషన్ పద్ధతిలో ముగురు డైరెక్టర్ల పదవికాలం పూర్తి అవుతుంది. ఈ ఏడాది సెప్టెంబరు 30 నాటికి మనుబోలు మండలం మడమనూరు సొసైటీ అధ్యక్షులు అన్నంరెడ్డి వరదారెడ్డి, కొవడలూరు మండలం యల్లాయ పాలెంసొసైటీ అధ్యక్షులు ఇసనాక సునీల్‌కుమార్‌రెడ్డి, దుత్తలూరు మండలం సోమలరేగడ సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డిల పదవి కాలం పూర్తి కానుండటంతో వీరి డైరెక్టర్ పదవుల ఎంపిక కోసం ఎన్నికల షెడ్యూల్‌ను శుక్రవారం ఎన్నికల అధికారి బి.హరిబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈనెల 23న నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురంలోని విజయాడెయిరీలో మూడు డైరెక్టర్ల పదవులకు దరఖాస్తులు ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించటం జరుగుతుందన్నారు. మదా య్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు నామినేషన్ల పరిశీలన జరుగుతుందని 24వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరనకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని, ఒకో 3 డైరెక్టర్ పదవికి రెండు కన్నా ఎక్కువ నామినేషన్లు వచ్చే అటువంటి పరిస్థితుల్లో ఈనెల 28న ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తామని, ఆపై వెంటనే ఓట్లు లెక్కింపుని నిర వ్హించి ఫలితాలు వెల్లడించటం జరుగుతుందన్నారు. అలాగే ఒక్కో డైరెక్టర్ పదవికి ఒకే దరఖాస్తు వస్తే వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారిని ప్రతిపాదించే అభ్యర్థులు, వారిని బలపరిచే అభ్యర్థులు అందరూ జిల్లా పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమితి లో ఓటు హక్కు 3ను కలిగి ఉండాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు తమను లేదా డెయిరీ ఎండి పిసీ కృష్ణమోహన్‌ను కార్యాలయం పనివేళ్లల్లో సం ప్రదించవచ్చన్నారు.

ఊటుకూరు హైస్కూల్‌కు ఇన్వెర్టర్, కంప్యూటర్‌లు వితరణ

సైదాపురం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కలిచేడు గ్రామంలోని శ్రీకళ్యాణ రామ మైనింగ్ కంపెనీ వారు ఊటుకూరు గ్రామానికి చెందిన అడ్వకేట్ పీవీ నారాయణరావులు కలిసి సంయక్తంగా పాఠశాలకు అవసరమైన 2కేవీ ఇన్వర్టర్‌లు, కంప్యూటర్‌ను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వీఎస్ఎస్ శర్మ ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. అలాగే విద్యార్థులకు గుర్తింపు కార్డులను కూడా అందించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, దాతల సహకారంతో అభివృద్ధికి తోడ్పడుతున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని ప్రధానోపాధ్యాయులు శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు దయాకరరావు, సుప్రియ, విద్యాకమిటీ చైర్మన్ చల్లా జయలక్ష్మీ, గ్రామ సర్పంచ్ పెంచలయ్య, టీడీపీ నాయకులు దశరధరామయ్య నాయుడు, అడ్వకేట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏపీఎస్ఎస్‌డీసీ నెల్లూరు ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వపి ంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్ ప్రసాద్, మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో అమెజాన్ గ్రూప్, సీఏజీఎల్, అమర్‌రాజా బ్యాటరీస్, సోమా ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు పాల్గొన్నారని, మొత్తం ఈ మేళాకు 220 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా.వారిలో ప్రతిభ కనబరిచిన 85 మందిని ఎంపిక చేసి వారికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఇటువంటి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెకెసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. బాల కోటేశ్వరరావు, రీజనల్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పి. కిరన్మయి, తదితరులు ఉన్నారు.

గీతాంజలిలో వ్యర్థ పదార్థాల నుంచి ఉపయోగకరమైన ఉత్పత్తుల తయారీ

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో శుక్రవారం కళాశాల అనుబంధ హ్యాపీ క్లబ్ విభాగం యొక్క ఉప విభాగం వర్ష క్లబ్ ఆధ్వర్యంలో వ్యర్థ పదార్థాల నుంచి ఉపయోగకరమైన ఉత్పత్తుల తయారీ ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ బీటెక్ విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభతో కార్డ్ బోర్డ్ కాగితం, మైనం, కొబ్బరి చిప్పలు, గవ్వలు, బంకమట్టి, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించి అనేక అందమైన ఆకర్షణీయమైన వస్తువులు తయారు చేశారన్నారు. తమ కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను మెరుగుదిద్ది వారికి ఇటువంటి ఆవిష్కణాత్మక సాంకేతిక విద్యను అందిస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హ్యాపీ క్లబ్ కన్వీనర్ డాక్టర్ టి. రవికుమార్, వర్ష క్లబ్ కన్వీనర్ ఎస్‌కే రఫియా బేగం, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఒకేషనల్ కోర్సు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఒకేషనల్ కోర్సులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశీలకులు ఎస్. శారదకుమారి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆమె ఒకేషనల్ ట్రైనర్స్ సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బాలికోన్నత పాఠశాలలో బ్యూటీ అండ్ వెల్‌నెస్ , ఫుడ్ ప్రాసెసింగ్ రెండు ఒకేషనల్ ట్రైనర్స్ ఉన్నారన్నారు. విద్యార్థినులు వారికి నచ్చిన ఉపయోగపడే కోర్సులను ఎంచుకుని అటువంటి వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పాఠశాలలో ఉన్న ఈ రెండు ట్రేడ్‌లకు సంబంధించి శిక్షకులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ఆ దిశగా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి , ఒకేషనల్ ట్రైనర్స్ ఉన్నారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్

నెల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం : జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే కాకుండా ఆర్థికంగా దివాలా తీయించాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ శ్రేణులు చేస్తున్న విమర్శలు చూస్తుంటే వారికి ఏం పరిస్థితుల్లో ఏం మాట్లాడాలో తెలీదని అర్థం చేసుకోవచ్చన్నారు. చంద్రబాబు ఇల్లు మునిగిపోతుందని విజయవాడలో ముంచేశారని విమర్శలు చేస్తున్నారు. ప్రజలు కొట్టిన దెబ్బతో జగన్‌మోహన్‌రెడ్డికి వైసీపీకి వారికి మతిస్థిమితం లేకుండా పోయిందని తెలిపారు. కాకాణికి వీధి గొడవలు అలవాటు, విపత్కర పరిస్థితుల్లో కూడా వీధి గొడవలలానే మాట్లాడుతున్నారు. అసలు కాకాని తన స్థితి పరిస్థితి తెలుసుకుని మాట్లాడాలని అబ్దుల్ గుర్తు చేశారు. టీడీపీ సూపర్ సిక్స్ అమలయ్యాక కాకాణిని, జగన్‌మోహన్‌రెడ్డిని గాడిదపై ఊరేగిస్తామని హెచ్చరించారు. వైసీపీ పాలనలో ఆంధ్రాలో సహజ వనరుల దోపిడి జరిగిందని, మన ప్రజలకు ఉద్యోగులకు మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఎంతో మంది అమాయకులపై అక్రమ కేసులు బనాయించి హత్యలు చేయించిన ఘనత కాకానికే దక్కుతుందన్నారు. వంద రోజులుకాకముందే సూపర్‌సిక్స్‌పై విమర్శలు ప్రారంభించారని అన్నారు. పేదవారి కోసం 9 లక్షలు ఇల్లు పేదలకు ఇచ్చే మనసు లేని ప్రభుత్వం, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేసిన ప్రభుత్వం పేదలను బాగు చేస్తుందా అని నిలదీశాడు. రెడ్ బుక్ కక్షలు, ప్రతీకారాలు తీర్చుకునేది కాదు, నీ బుక్ ధర్మాన్ని నడిపించేది దుర్మార్గపు పనులు పాపాలు చేసి తప్పించుకోవాలని చూసే వారిని దోషులుగా నిరూపించడమే రెడ్‌బుక్ ఉద్దేశమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి మాటనిలబెట్టుకున్నారని అన్నారు. వైసీపీ ప్రతిపక్షానికి కూడా పనికిరాదు నూతన ప్రభుత్వం ఏర్పడిన ప్రది రోజులకే రాష్ట్రపతి పాలన కోరారని, వైసీపీ వారి మతిస్థిమితం ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. త్వరలో ప్రజల ఆకాంక్షలు తీరబోతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు జన్మి రమణయ్య, సాబీర్ ఖాన్ రాజా నాయుడు, జాఫర్ షరీఫ్, మొయినుద్దీన్, మన్నెం పెంచల నాయుడు, గంగాధర్, పముజుల ప్రదీప్, ఎల్సీ రమణారెడ్డి, అస్లాం మునిశేఖర్ నాయుడు, ఆకుల రాజేష్, జాఫర్ ఖాన్